గుట్ట లక్ష్మీనర్సింహులకు నిత్యారాధనలు

యాదగిరిగుట్ట, మే 8 : యాదగిరిగుట్ట లక్ష్మీ నరసింహ స్వామి దివ్యక్షేత్రంలో స్వామి, అమ్మవార్లకు బుధవారం నిత్యారాధనలు ఘనంగా జరిగాయి. తెల్లవారుజామునే ఆల యాన్ని తెరిచిన అర్చకులు సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపారు. అనంతరం తిరువారాధన జరిపి ఉదయం ఆరగింపు చేప ట్టారు. ప్రధానాలయంలో స్వామివారికి నిజా భిషేకం జరిపారు. అనంతరం స్వామికి తులసీ సహస్రనామార్చన, అమ్మవారికి కుంకుమా ర్చన, ఆంజనేయస్వామికి సహస్రనామార్చన చేపట్టి భక్తులకు స్వామి, అమ్మవార్ల దర్శన భాగ్యం కల్పించారు. స్వామి, అమ్మవార్ల నిత్య తిరుకల్యాణోత్సవం వైభవంగా జరిగింది. సాయంత్రం స్వామివారికి తిరువీధి, దర్బార్ సేవలు నిర్వహించారు. రాత్రి శయనోత్సవం జరిపి ద్వారా బంధనం గావించారు. సుమారు 6 వేల మంది భక్తులు స్వామివారిని దర్శించు కున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. ఆలయ ఖజానాకు రూ.13,82,158 ఆదాయం సమకూరినట్లు ఆలయ ఈఓ భాస్కర్‌రావు వెల్లడించారు.

బీఆర్ఎస్ పార్టీలో చేరికలు

ధర్మారంలో గులాబీ కండువా కప్పి బీఆర్ఎస్‌లోకి ఆహ్వానిస్తున్న మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్

అడ్డగూడూరు,మే 8: మండలంలోని ధర్మారం గ్రామ మాజీ సర్పంచ్ భర్త శీలం దావిద్‌తో పాటు వంశీ, నర్సింహ, శ్రీకాంత్, రంగు సానయ్యతో పాటు పలువురు బుధ వారం కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీ అభివృద్ధి కోసం పని చేయనున్నట్లు తెలిపారు. కార్యక్ర మంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కొమ్మిడి ప్రభాకర్‌రెడ్డి, ఎంపీటీసీ చిగుళ్ల ఉపేంద్ర, సింగిల్ విండో మాజీ చైర్మన్ పోన్నాల వెంక టేశ్వర్లు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ చిప్ప లపల్లి మహేంద్రనాథ్ తదితరులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు సింగిల్‌విండో చైర్మన్‌పై నెగ్గిన అవిశ్వాసం

చేతులు ఎత్తి మద్దతు తెలుపుతున్న సింగిల్ విండో డైరెక్టర్లు

అడ్డగూడూరు, మే 8 : అడ్డగూడూరు సింగిల్ విండో చైర్మన్ పొన్నాల వెంకటేశ్వ ర్లుపై ఫిబ్రవరి 12న అవిశ్వాస తీర్మానం పెట్టగా ఆయన కోర్టును ఆశ్రయిం చారు. సోమవారం పొన్నాల వెంకటేశ్వర్లు పిటిషన్‌ను కోర్టు కొట్టి వేయడంతో నూతన చైర్మన్‌గా కొప్పుల నిరం జన్‌రెడ్డిని ఎన్నుకున్నట్లు డీసీఓ పాల్వాయి ప్రవీణ్‌కుమార్ తెలిపారు. 13 మంది డైరెక్టర్లు గానూ 9 మంది హాజరయ్యారు. హాజరైన వారిలో వైస్ చైర్మన్ చేడె చంద్రయ్య, కొప్పుల నిరంజన్‌రెడ్డి, జ్యోత్స్నమ్మ, వేముల భిక్షం, మానుపాటి భిక్షం, సంగు సురేందర్‌రెడ్డి, కడారి శ్రీశైలం, బైరెడ్డి అశోక్‌రెడ్డి, పండుగ నర్సయ్య ఉండగా, చైర్మన్ పొన్నాల వెంకటే శ్వర్లు, డైరెక్టర్లు పోగుల నర్సిరెడ్డి, ఎల్లంల వీర స్వామి, బాలెంల ఎల్లమ్మ హాజరు కాలేదు.

కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి

- తాసీల్దార్‌కు బాధితుల వినతి

తాసీల్దార్ అంజిరెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న బీఎన్ తిమ్మాపూర్ గ్రామస్తులు

భువనగిరి అర్బన్, మే 8 : హుస్నేనా బాద్ పరిధిలో ప్లాట్లను కబ్జా చేసిన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని కోరుతూ భువనగిరి తాసీల్దార్ అంజిరెడ్డికి బుధ వారం బాధితులు వినతి పత్రం అందజే శారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ.. బస్వాపురం ప్రాజెక్టులో ముంపు నకు గురైన వారికి పట్టణ పరిధిలోని 107 సర్వే నంబర్‌లో ప్లాట్లు కేటాయించారని, ఆ లేఅవుట్‌లో కొన్ని ప్లాట్లు మిగలగా వాటిని కొందరు నాయకులు, ప్రజలు ఆక్రమించుకు న్నారని ఆరోపించారు. వెంటనే విచారణ జరిపి కబ్జాకు గురైన ప్లాట్లను మిగిలిన బాధి తులకు కేటాయించాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో వల్దాస్ రాజు, గండయ్య, ఆగాచారి, రాములు, నరేశ్, నవీన్, శ్రీశైలం, వెంకటేశ్, రాజు, భిక్షపతి, రావుల శ్రీను, చంద్రాచారి, సాయికుమార్ ఉన్నారు.

నేటి బీఆర్ఎస్ రోడ్ షోను విజయవంతం చేయాలి

- హుజూర్‌నగర్ పార్లమెంట్ ఎన్నికల ఇన్‌చార్జి ఒంటెద్దు నరసింహారెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఒంటెద్దు నరసింహారెడ్డి

హుజూర్‌నగర్, మే 8 : లోక్‌సభ ఎన్నికల ప్రచారంలో భాగంగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వ ర్యంలో గురువారం హుజూర్‌నగర్‌లో నిర్వహించే రోడ్ షోను విజయవంతం చేయాలని హుజూర్‌న గర్ పార్లమెంట్ ఎన్ని కల ఇన్‌చార్జి ఒంటెద్దు నరసింహారెడ్డి అన్నారు. బుధవారం పట్టణం లోని పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లా డారు. గురువారం సాయంత్రం 5 గంటలకు జరుగనున్న రోడ్డు షోకు బీఆర్ఎస్ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డి, మాజీ మంత్రి, ఎమ్మెల్యే జగదీశ్‌రెడ్డి హాజరు కాను న్నట్లు తెలిపారు. తెలంగాణ ప్రజలకు మోస పూరిత హామీలను ఇచ్చి అధికారంలోనికి వచ్చిన కాంగ్రెస్ పార్టీ నాయకులు అధికారం లోకి వచ్చిన తర్వాత కూడా అదే ధోరణిని కొనసాగిస్తున్నట్లు మండిపడ్డారు. ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలో ఏ ఒక్కటి కూడా అమలు చేయడం లేదన్నారు. ఓట్ల కోసం మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, కాంగ్రెస్ నాయకులు పచ్చి అబద్దాలు ఆడుతున్నారని దుయ్యబట్టారు. మోసం చేయడమే కాంగ్రెస్ పార్టీ నైజం అన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయని కాంగ్రెస్‌కి ఓటు అడిగే నైతిక హక్కు లేదన్నారు. రైతుల దగ్గర నుంచి ధాన్యం కొనుగోలు చేయకుండా కాంగ్రెస్ ప్రభుత్వం కాలయాపన చేస్తుందన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో ఆ పార్టీకి ఘోర పరా జయం తప్పదన్నారు. పదేండ్లు దేశాన్ని పాలించిన బీజేపీ యువతకు 2 కోట్ల ఉద్యో గాలు ఇస్తామని చెప్పి మోసం చేసినట్లు చెప్పారు. విభజన హామీలను అమలు చేయ డంలో పూర్తిగా విఫలమైనట్లు తెలిపారు. నదుల అనుసంధానం పేరుతో గోదావరి జలాలను తరలించుకుపోయేందుకు బీజేపీ కుట్రలు చేస్తుందన్నారు. తెలంగాణకు కేసీఆర్ నాయకత్వమే శ్రీరామ రక్ష అన్నారు. లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్ 10 స్థానాల్లో విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జడ్పీటీసీ కొప్పుల సైదిరెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నాగేశ్వర్‌రావు, పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి అమర్, రంగా చారి, నగేశ్‌రాథోడ్, రాంబాబు పాల్గొన్నారు.

నేత్రదానంతో ఇతరుల జీవితాల్లో వెలుగు

- నేత్ర ట్రస్ట్ అధ్యక్షుడు శ్రీనివాస్‌రావు

కోదాడ, మే 8 : నేత్రదానంతో కంటిచూపు కోల్పోయిన మరికొందరు జీవితాల్లో వెలు గులు నింపొచ్చని కోదాడ స్వర్ణభారతి చారిట బుల్ ట్రస్ట్ అధ్యక్షుడు గాదంశెట్టి శ్రీనివాస్ రావు అన్నారు. మంగళవారం రాత్రి కోదాడ శ్రీనివాసనగర్‌లో పోలిశెట్టి స్వరాజ్యం అనా రోగ్యంతో మృతిచెందారు. స్వర్ణభారతి చారి టబుల్ ట్రస్ట్ సభ్యులు ఆమె కుటుంబ సభ్యు లను కలిసి అవగాహన కల్పించడంతో వారు నేత్రదానానికి అంగీకరించారు. దాంతో ఖమ్మం నేత్ర నిధి వారికి సమాచారం అందించి నేత్రాలను సేకరించారు. కార్యక్ర మంలో నేత్రదానం ఇన్‌చార్జి పైడిమర్రి సుధా కర్, జాయింట్ సెక్రటరీ యాద సుధాకర్, రవికుమార్, కుటుంబ సభ్యులు పోలిశెట్టి బ్రహ్మం, నవీన్, పురుషోత్తం, శ్రీనివాస్‌రావు, విశ్వనాథం, రమేశ్, ప్రకాశం, కుక్కడపు వెంకటేశ్వర్‌రావు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : నాగులపహాడ్‌లో కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న ఎంపీపీ భిక్షం, మండలాధ్యక్షుడు యుగేందర్

చివ్వెంల : గాయంవారిగూడెంలో ఇంటింటి ప్రచారంలో కారు గుర్తును చూపించి ఓటు అభ్యర్థిస్తున్న జడ్పీటీసీ భూక్యా సంజీవ్‌నాయక్

మోతె : లాల్‌తండాలో ప్రచారం నిర్వహిస్తున్న కోదాడ నియోజకవర్గ ఇన్‌చార్జి కటికం సత్తయ్యగౌడ్

నాగారం : వర్ధమానుకోటలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్పలయ్య

బొడ్రాయిబజార్ : పట్టణంలోని 17వ వార్డులో ఇంటింటి ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కోదాడ రూరల్ : గుడిబండ ప్రచారంలో మాజీ ఎంపీపీ చింతా కవితారెడ్డి

ప్రజా సంక్షేమమే బీఆర్ఎస్ ఎజెండా

- రైతు బాంధవుడు కేసీఆర్
- కాంగ్రెస్, బీజేపీ రెండూ రెండే
- ఆ పార్టీలకు ఓటు అడిగే నైతిక హక్కు లేదు
- ఆత్మకూర్.ఎస్ ఇంటింటి ప్రచారంలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

ఆత్మకూర్.ఎస్ : ఆత్మకూర్.ఎస్‌లో ఇంటింటి ప్రచారంలో మహిళలతో మాట్లాడుతున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి

ఆత్మకూర్.ఎస్, మే 8 : ప్రజల సంక్షేమమే బీఆర్ఎస్ పార్టీ ఎజెండా అని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. ఆచరణకు సాధ్యం కాని హామీలతో ప్రజలను బురిడి కొట్టించి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని దుయ్యబట్టారు. బుధవారం ఆత్మ కూర్.ఎస్ మండల కేంద్రంలో స్థానిక నాయ కులతో కలిసి బీఆర్ఎస్ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డికి మద్దతుగా ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ అధికారం చేపట్టి ఐదు నెలలు పూర్తవుతున్నా ఒక్క హామీ కూడా అమలు చేయడం లేదని, నేటికి బీఆర్ఎస్ ప్రభుత్వానికి సంబంధించిన పథకాలే అమల వుతున్నట్లు తెలిపారు. ప్రభుత్వం తీరు చూస్తుంటే రాబోయే రోజుల్లో రైతు బంధు, రైతు బీమా వంటి పథకాలు కనుమరుగ య్యేలా కనిపిస్తుందన్నారు. రైతుల కోసం నిరంతరం పరితపించే నాయకుడు కేసీఆర్ మాత్రమేనని, రైతు సంక్షేమ ప్రభుత్వం బీఆర్ ఎస్ అన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని గెలిపిస్తేనే హామీలు నెరవేర్చుతామని స్వయంగా సీఎం రేవంత్‌రెడ్డి చెబుతున్న విష యాన్ని ప్రజలు గమనించాలని కోరారు. పేదల కుటుంబాల్లో వెలుగులు నిండాలంటే బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థులు కంచర్ల కృష్ణారెడ్డి, క్యామ మల్లేశ్‌లను గెలిపించాలన్నారు. కాంగ్రెస్ కబంద హస్తాల నుంచి తెలంగాణకు విముక్తి కలుగాలంటే బీఆర్ఎస్ పార్టీని ఆదరిం చాలన్నారు. మోసపూరిత వాగ్దానాలతో ప్రజ లను ఇప్పటికే మోసం చేసిన కాంగ్రెస్ మరో సారి చేస్తున్న తప్పుడు హామీలను పసిగట్టి నట్లు తెలిపారు. కాంగ్రెస్, బీజేపీ దొందు దొందే అన్న ఆయన ఆ పార్టీలకు ఓటు అడిగే నైతిక హక్కు లేదన్నారు. ప్రచారంలో వస్తున్న అపూర్వ స్పందన ఇప్పటికే బీఆర్ఎస్ అభ్య ర్థుల విజయాన్ని ఖాయం చేసిందన్న జగదీశ్ రెడ్డి ఈ నెల 13న పోలింగ్ బూత్‌లలో ప్రజలు ఇచ్చే తీర్పుతో కాంగ్రెస్ పార్టీ అడ్రస్ గల్లంత వ్వడం ఖాయమని పేర్కొన్నారు. కార్యక్ర మంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు మర్ల చంద్రారెడ్డి, మండలాధ్యక్షుడు తూడి నర్సింహా రావు, పీఏసీఎస్ చైర్మన్ కొణతం సత్యనారా యనరెడ్డి, మార్కెట్ మాజీ వైస్ చైర్మన్ ముద్ద కృష్ణారెడ్డి, బత్తుల రాజేంద్రప్రసాద్, కసగాని బ్రహ్మం, నేరెళ్ల వెంకన్న, మిర్యాల వెంకట్‌రెడ్డి, బెల్లంకొండ యాదగిరి, సత్యనారాయణరెడ్డి, మిర్యాల శేఖర్‌రెడ్డి పాల్గొన్నారు.

బొడ్రాయిబజార్ : అబద్ధపు హామీలతో అధి కారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రజా సంక్షేమాన్ని మరిచి ప్రజలను మోసం చేసిందని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ నిమ్మల శ్రీని వాస్‌గౌడ్ అన్నారు. కంచర్ల కృష్ణారెడ్డి గెలు పును కోరుతూ సూర్యాపేట పట్టణంలోని 14, 17 వార్డుల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. ఈ నెల 13న జరిగే ఎన్నికల్లో కారు గుర్తుపై ఓటు వేసి కంచర్ల కృష్ణారెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్య క్రమంలో కౌన్సిలర్ చింతలపాటి భరత్ మహ జన్, పార్టీ పట్టణాధ్యక్షుడు సవరాల సత్యనార యణ, ప్రధాన కార్యదర్శి బూర బాలసైదులు, డాక్టర్ కరుణాకర్‌రెడ్డి, సుంకరి రమేష్, మడి పెల్లి విక్రమ్, కొండపల్లి సాగర్‌రెడ్డి, బండారు రాజా, సయ్యద్ సలీం, బొమ్మగాని శ్రీనివాస్ పాల్గొన్నారు.

కాంగ్రెస్, బీజేపీకి బుద్ధి చెప్పాలి

చివ్వెంల : లోక్‌సభ ఎన్నికల్లో కాంగ్రెస్, బీజే పీకి ప్రజలు ఓటుతో బుద్ధి చెప్పాలని జడ్పీటీసీ భూక్యా సంజీవ్‌నాయక్ కోరారు. మండలం లోని గాయంవారిగూడెం, బంగారుతండాలో బీఆర్ఎస్ నల్లగొండ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారెడ్డిని గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. కార్యక్ర మంలో బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు రావిచెట్టు సత్యం, మాజీ జడ్పీటీసీ రౌతు నర్సింహారావు, జిల్లా నాయకులు ధరావత్ బాబునాయక్, కంచర్ల గోవిందరెడ్డి, సైదులు, కమల, ఊట్కూరి సైదులు, సైదులు, నాగూ నాయక్, హనుమంతరావు, నాగరాజు, అనిల్, చాంప్లా, అర్జున్ పాల్గొన్నారు.

తుంగతుర్తి : ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజ లను మోసం చేసిన కాంగ్రెస్ పార్టీకి లోక్‌సభ ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని బీఆర్ఎస్ మండలా ధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. మండలంలోని వెంపటి గ్రామంలో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్ గెలుపును కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణకు అన్ని విధాల అన్యాయం చేసిందని అలాంటి పార్టీకి ఓట్లు వేయొద్దన్నారు. వైస్ ఎంపీపీ మట్టపల్లి శ్రీశైలంయాదవ్, జిల్లా నాయకులు గుండగాని రాములు, తునికి సాయిలు, దొంగరి శ్రీనివాస్, మల్యాల రాములు, వెంపటి గ్రామ శాఖ అధ్యక్షుడు దేశబోయిన హరీశ్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి జెక్కి సతీశ్, కొండగడుపుల నాగయ్య, బీఆర్ఎస్‌వీ మండ లాధ్యక్షుడు రచ్చ నవీన్ పాల్గొన్నారు.

నాగారం : మండలంలోని వర్ధమానుకోట గ్రామంలో క్యామ మల్లేశ్ గెలుపు కోరుతూ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కల్లెట్లపల్లి ఉప్ప లయ్య ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వ హించారు. కార్యక్రమంలో నాయకులు గుండ గాని అంబయ్య, రామిరెడ్డి, అంజయ్య, చిల్లర చంద్రమౌళి, కూరం వెంకన్న, ఈదుల కిరణ్, మహేందర్, ఎంపీటీసీ ఈరేటి స్వప్న, గ్రామ శాఖ అధ్యక్షులు బండగొర్ల యల్లయ్య, వినోద్ కుమార్, మల్లేశ్, నాగయ్య, శేఖర్ పాల్గొ న్నారు.

బీఆర్ఎస్సే తెలంగాణకు శ్రీరామరక్ష

నూతనకల్ : బీఆర్ఎస్సే తెలంగాణకు శ్రీరామ రక్ష అని ఆ పార్టీ మండలాధ్యక్షుడు మున్న మల్లయ్య అన్నారు. మండలంలోని మాచన పల్లి, లింగంపల్లి, బిక్కుమళ్ల గ్రామాల్లో బీఆర్ ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్‌ను గెలిపించా లని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో నాయకులు బత్తుల సాయిల్‌గౌడ్, ఎంపీటీసీ గాడ్దుల రజి తాలింగరాజు, చూడి లింగారెడ్డి, మున్న లింగయ్య, బిక్కి బుచ్చయ్య, కొంపెల్లి రాంరెడ్డి, బత్తుల విజయ్‌కుమార్, బత్తుల విద్యాసాగర్, మహేశ్వరం మల్లికార్జున్, పులుసు లింగమల్లయ్య, పులుసు వెంకన్న పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ మాయ మాటలు నమ్మి మోసపోయామని ప్రజలు గోడు వెల్లబోసుకుంటున్నట్లు ఎంపీపీ నెమ్మాది భిక్షం, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు దొంగరి యుగేందర్ తెలిపారు. మండలం లోని నాగులపాటి అన్నారం, నారాయణ గూడెం, నాగులపహాడ్ గ్రామాల్లో లోక్‌సభ ఎన్నికల్లో కారు గుర్తుకు ఓటు వేసి కంచర్ల కృష్ణారెడ్డిని గెలిపించాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించి మ్టాలాడారు. నాయ కులు నాతాల జానకిరాంరెడ్డి, వెన్న సీతారాం రెడ్డి, ఎగ్గడి మురళి, మామిడి నాగయ్య, రాయిలీ శ్రీనివాస్, లక్ష్మి, దాసరి శ్రీను, కొండ జానకిరాములు పాల్గొన్నారు.

కారు గుర్తుపై ఇంటింటికీ అవగాహన

మద్దిరాల : మండలంలోని కుక్కడం, మామిం డ్లమడవ గ్రామాల్లో బీఆర్ఎస్ మండలాధ్య క్షుడు ఎస్ఏ రజాక్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కారు గుర్తుపై ఓటు వేసి క్యామ మల్లేశ్‌ను గెలిపించాలని కోరారు. సంక్షేమ పథకాలు ప్రజలకు మళ్లీ అందాలంటే బీఆర్ఎస్‌కు మద్దతు తెలుపాలని పేర్కొన్నారు. వైస్ ఎంపీపీ బెజ్జంకి శ్రీరాంరెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు మల్లు కలింగారెడ్డి, వల్లమల్ల జలేం దర్, భూక్య వీరన్న, బిక్కు, లింగరాజు, యాకయ్య, సతీశ్, మహంకాళి, చంద్రయ్య, లింగమల్లు పాల్గొన్నారు.

అర్వపల్లి : బీఆర్ఎస్ భువనగిరి ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేశ్ గెలుపునకు కార్యకర్తలు కృషి చేయాలని పార్టీ మండలాధ్యక్షుడు గుండగాని సోమేశ్‌గౌడ్ అన్నారు. మండలంలోని వేల్పు చర్లలో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లా డారు. నాయకుడు బొడ్డు రామలింగయ్య, గ్రామ శాఖ అధ్యక్షుడు సంపతి కిరణ్, మార్కెట్ మాజీ డైరెక్టర్ నరేశ్, మాజీ సర్పంచ్ కరుణాకర్ పాల్గొన్నారు.

కోదాడ రూరల్ : కంచర్ల కృష్ణారెడ్డిని గెలిపిం చాలని కోరుతూ మాజీ ఎంపీపీ చింతా కవితా రెడ్డి గుడిబండలో ప్రచారం నిర్వహించారు. అలాగే అనంతగిరి మండల పరిధి మొగలా యికోటలో మాజీ సర్పంచ్ పొర్లళ్ల ఉమ, సత్య నారాయణ ఇంటింటి ప్రచారం నిర్వహిం చారు.

మోతె : కంచర్ల కృష్ణారెడ్డి గెలుపు నల్లేరు మీద నడకే అని కోదాడ నియోజకవర్గ ఇన్‌చార్జి కటికం సత్తయ్యగౌడ్ అన్నారు. మండలంలోని లాల్‌తండాలో ఇంటింటి ప్రచారం నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో మండలాధ్య క్షుడు శీలం సైదులు, ప్రధాన కార్యదర్శి మధు సూదన్‌రెడ్డి, సతీశ్, ఝూన్సీ, ఉమావెంకన్న పాల్గొన్నారు.

చిలుకూరు : మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో కంచర్ల కృష్ణారెడ్డి గెలుపును కాంక్షిస్తూ బీఆర్ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్లమెంట్‌లో ప్రజా సమస్యలపై గొంతుక వినిపించేది ఒక్క బీఆ ర్ఎస్సే అన్నారు. కార్యక్రమంలో నాయకులు కస్తూరి సైదులు, కొడారు రాంబాబు, అన్న పూర్ణ, వెంకయ్య, అంబాల రాంబాబు, పాషా, చిలువేరు నర్సయ్య, శ్రీను, లింగరాజు పాల్గొ న్నారు.

మఠంపల్లి : ప్రజా సమస్యల పరిష్కారం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై పోరాడేం దుకు బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కంచర్ల కృష్ణారె డ్డిని గెలిపించాలని బీఆర్ఎస్ నాయకుడు పిండిప్రోలు రామచంద్రయ్య అన్నారు. మండల కేంద్రంలో ఇంటింటి ప్రచారం నిర్వ హించారు. అలాగే ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి ఓట్లు అభ్యర్థించారు. బీఆర్ఎస్ నాయకులు జాల కిరణ్, ఎంపీటీసీ సైదమ్మ, గాయం రామాంజిరెడ్డి, కొమ్ము సైదులు, ఆరాల నాగరాజు, కస్తాల మట్టయ్య, పోతబ త్తిని శ్రీనివాస్ పాల్గొన్నారు.

పాలకవీడు : కంచర్ల కృష్ణారెడ్డి గెలుపు కోసం బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కిష్టిపాటి అంజి రెడ్డి, ప్రధాన కార్యదర్శి రవినాయక్ ఆధ్వ ర్యంలో బొత్తలపాలెం, మీగడంపహాడ్ తండాలో ప్రచారం నిర్వహించారు. ఆచరణ సాధ్యంకాని హామీలను ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి లోక్‌సభ ఎన్నికల్లో ప్రజలు తగిన విధంగా బుద్ధి చెప్పడానికి సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. నాయకులు బోగాల వీరారెడ్డి, వెంకటేశ్వర్లు, తాటికొండ వెంకట్‌రెడ్డి, పసుపులేటి సైదులు, మందనా గయ్య, రామారావు పాల్గొన్నారు.

కంచర్ల కృష్ణారెడ్డి గెలుపే ధ్యేయంగా

నేరేడుచర్ల : కంచర్ల కృష్ణారెడ్డి గెలుపే ధ్యేయంగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు మండలంలోని మేడారం బక్కయ్యగూడెం, ఫెత్తపురం, నేరేడుచర్ల మున్సిపాలిటీలోని పలు వార్డుల్లో గడప గడపకూ తిరుగుతూ కేసీఆర్ నాయకత్వమే రాష్ట్రానికి శ్రీరామ రక్ష అని, పదేండ్లలో చేసిన అభివృద్ధి పనులు, అందిం చిన సంక్షేమ పథకాలను ఓటర్లకు వివరిస్తూ కారు గుర్తుకే ఓటు వేయాలని అభ్యర్థించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అరిబండి సురేశ్‌బాబు, డీసీసీబీ డైరెక్టర్ దొండ పాటి అప్పిరెడ్డి, మున్సిపల్ మాజీ చైర్మన్ జయ బాబు, మార్కెట్ మాజీ చైర్మన్ శ్రీధర్, గ్రంథా లయ మాజీ చైర్మన్ గుర్రం మార్కండేయ, కౌన్సిలర్ సాయి, రాపోలు నవీన్, అన్నపురెడ్డి నారాయణరెడ్డి, లింగయ్య, రాజేశ్, రాములు, రామకృష్ణ, శ్రీను, రాంరెడ్డి, భరత్, వెంక టయ్య పాల్గొన్నారు.

పనిచేసే పార్టీకే పట్టం కట్టాలి

గరిడేపల్లి : పని చేసే పార్టీకి పట్టం కట్టాలని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గుగులోతు కృష్ణా నాయక్ అన్నారు. మండలంలోని గరిడేపల్లి, ఎల్‌బీనగర్, కోదండరామాపురం గ్రామాల్లో కంచర్ల కృష్ణారెడ్డి గెలుపును కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నీటి పారుదల శాఖ మంత్రిగా ఉన్నప్పటికీ ఈ నియోజకవర్గంలో సాగు, తాగునీటి కష్టాలు ఉన్నాయంటే కాంగ్రెస్ నాయకుల పనితన మేంటో అర్థమవుతుందన్నారు. కార్యక్ర మాల్లో సర్వారం పీఏసీఎస్ చైర్మన్ వీరంరెడ్డి శంభిరెడ్డి, ఎంపీటీసీలు కడియం స్వప్నావెంక ట్‌రెడ్డి, కడప ఇసాక్, నాయకులు గుత్తికొండ వెంకటరమణారెడ్డి, మాశెట్టి శ్రీహరి, మన్సూర్ అలీ, రాంసైదులు, పెండెం వీరయ్య, వెంకట్రా ములు, గరిడేపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు ప్రధాని సైదులు, కుక్కడపు గురువయ్య, కీత రామారావు, త్రిపురం సీతారాంరెడ్డి, రవీంద ర్‌రెడ్డి. వెంకటేశ్వర్లు, మచ్చ మురళి, తెలబాటి నరేశ్ పాల్గొన్నారు.

ఘనంగా గొంగిడి మహేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు

యాదగిరిగుట్ట : వంగపల్లిలో గొంగిడి మహేందర్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్ఎస్ జిల్లా నాయకుడు వంటేరు సురేశ్‌రెడ్డి

యాదగిరిగుట్ట/రాజాపేట/తుర్కపల్లి/బొ మ్మలరామారం/మోటకొండూరు, మే 8 : డీసీసీబీ చైర్మన్ గొంగిడి మహేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు బుధవారం ఘనంగా జరిగాయి. యాదగిరిగుట్ట మండలం వంగపల్లిలో బీఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో కేక్ కట్ చేశారు. మహేందర్‌రెడ్డికి మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు సూదగాని హరిశంకర్‌గౌడ్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అంతకుముందు బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు కర్రె వెంకటయ్య, మైలారిగూడెం మాజీ ఉప సర్పంచ్ మారెడ్డి కొండల్‌రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా నాయకుడు వంటేరు సురేశ్‌రెడ్డి ఆధ్వర్యంలో గొంగిడి మహేందర్‌రెడ్డిని లక్ష్మీనర్సింహ స్వామి పాదాల వద్ద భారీ గజమాలతో గొంగిడి దంపతులను సత్కరించారు. కార్యక్రమంలో నార్మాక్స్ చైర్మన్ లింగాల శ్రీకర్‌రెడ్డి, జడ్పీటీసీ అనూరాధ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రవీందర్‌గౌడ్, రైతుబంధు సమితి డైరెక్టర్ మిట్ట వెంకటయ్య, మండల సెక్రటరీ జనరల్ కసావు శ్రీనివాస్, పట్టణ సెక్రటరీ జనరల్ పాపట్ల నరహరి, వంగపల్లి మాజీ ఉప సర్పంచ్ రేపాక స్వామి, ఎంపీటీసీ రేపాక మానిక, మాజీ సర్పంచులు తోటకూరి బీరయ్య, మొగిలిపాక రమేశ్ పాల్గొన్నారు. అలాగే రాజాపేటలో మహేందర్‌రెడ్డి జన్మదిన వేడుకలు నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు గొల్లపల్లి రాంరెడ్డి, మహిళా అధ్యక్షురాలు ఎడ్ల బాలలక్ష్మి, సీసీ బ్యాంక్ చైర్మన్ చింతలపూరి భాస్కర్‌రెడ్డి, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు బెడిద వీరేశం, సందిల భాస్కర్‌గౌడ్, కాకళ్ల ఉపేందర్, కూతురు లింగం, గుంటి మధుసూదన్‌రెడ్డి, సట్టు తిరుమలేశ్, గుర్రం నర్సింహులు, రేగు సిద్ధులు, మర్ల నాగరాజు, రెడ్డబోయిన రాజు, దాసు, జశ్వంత్, కోటయ్య పాల్గొన్నారు. తుర్కపల్లి మండలం వాసాలమర్రిలో ఎంపీటీసీల ఫోరం మండలాధ్యక్షుడు పలుగుల నవీన్‌కుమార్, బొమ్మలరా మారంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పోలగాని వెంకటేశ్ గౌడ్, ఎంపీపీ చిమ్ముల సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో, మోటకొండూరులో కేక్ కట్ చేశారు.



యాదగిరిగుట్ట : వంగపల్లిలో గొంగిడి మహేందర్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతున్న బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు హరిశంకర్‌గౌడ్



రాజాపేట : కేక్ కట్ చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల రాగి తీగ చోరీ

పాలకవీడు గ్రామ శివారులో దుండగులు ధ్వంసం చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లు

పాలకవీడు, మే 8 : మండలంలోని పలు గ్రామాల్లో దొంగలు చెలరేగిపో తున్నారు. మండల కేంద్రంతో పాటు పలు గ్రామాల్లో రైతుల పొలాల వద్ద గల విద్యుత్ మోటార్లు, వ్యవ సాయ పరికరాలు, విద్యుత్ తీగలను దొంగలు అపహరించుకు పోతున్నారు. విద్యుత్ మోటార్లే కాకుండా దొంగలు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను సైతం ధ్వంసం చేసి కాపర్ వైరు చోరీ చేస్తున్నారు. విద్యుత్ అధికారులు వ్యవసాయ పొలాల వద్ద జంపర్లు కట్ చేస్తుడండంతో విద్యుత్ సర ఫరా పూర్తిగా నిలిచిపోవడంతో దొంగలకు మోటార్ ఎత్తుకుపోవడం, ట్రాన్స్‌ఫార్మర్లు ధ్వంసం చేసి కాపర్ తీగలు చోరి చేయడం సులువుగా మారిందని పలువురు రైతులు అభిప్రాయపడుతున్నారు. ఈ విషయమై ఎస్ఐ లక్ష్మీనారాయణ స్పందిస్తూ వేసవిలో రైతులు అప్రమత్తంగా ఉండాలని సూచిం చారు. పొలాల వద్ద గల మోటార్లను ఇంట్లో భద్రపరుచుకోవాలని, పొలాల వైపు అపరి చిత వ్యక్తుల సంచారం గుర్తిస్తే అప్రమత్తమై తమకు సమాచారం తెలుపాలన్నారు. దుండ గులను త్వరలోనే పట్టుకోనున్నట్లు తెలిపారు.

విద్యుదాఘాతంతో మహిళ మృతి

సూర్యాపేట రూరల్, మే 8 : విద్యుదాఘా తంతో మహిళ మృతి చెందిన ఘటన మండలం లోని బాలెంల గ్రామంలో బుధవారం జరిగింది. గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామా నికి చెందిన శివరాత్రి అంజమ్మ (45) ఇంట్లో బట్టలు ఆరవేస్తుండగా తీగకు విద్యుత్ సరఫరా కావడంతో షాక్‌కు గురై అక్కడికక్కడే మృతి చెందింది. భర్త యాదగిరి పదేండ్ల క్రితం అనారో గ్యంతో మృతిచెందాడు. అంజమ్మకు ఒక కుమార్తె, ఇద్దరు కుమారులు ఉన్నారు.

ఆర్థిక సాయం

తుంగతుర్తి, మే 8 : మండలంలోని రావులపల్లి ఎక్స్‌రోడ్‌తండాకు చెందిన గుగులోతు హచ్య వడ్రంగి అనారో గ్యంతో బాధపడుతూ బుధవారం మృతి చెందాడు. నిరుపేద కుటుంబం కావడంతో గ్రామానికి చెందిన, నిర్మల్ పట్టణ ఎస్ఐ గుగులోతు సుమలత దహన సంస్కారాల కోసం తన సోద రుడు సురేందర్ ద్వారా రూ.3 వేల ఆర్థిక సాయం అందించారు.